www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | ఆదివారం | 27 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00






- నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ
- రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న సంస్థ

## స్కిల్స్ యూనివర్సిటీ ప్రక్రియలో

# మరో ముందడుగు

హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ యువతను ప్రపంచంలోనే అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వానికి మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ కి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్-ఎస్ సుబ్బారావు గారి సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మెఘా కంపెనీ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి మెఘా ఎండీ కృష్ణారెడ్డి గారి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపారు. స్కిల్స్ వర్సిటీలో అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సి ఎస్ ఆర్ ) నిధుల నుంచి రూ. 200 కోట్లు కేటాయించింది. ఈ క్యాంపస్‌లో అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్స్ నిర్మిస్తామని పీవీ కృష్ణారెడ్డి గారు తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి గారు మెఘా కంపెనీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ శివారు కందుకూరు మండలంలో మీర్‌ఖాన్‌పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ శ్రేణి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి గత ఆగస్టులోనే ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను నేటి సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. డిజైన్లకు తుది రూపం ఇచ్చి నవంబర్ 8 వ తేదీన యూనివర్సిటీ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తా... నాకు దొరికితే బట్టలూడదీసి కొడతా - జగ్గారెడ్డి

- తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై ట్రోలింగ్ చేస్తున్నారని ఆగ్రహం
- నాయకుల ప్రసంగాలను ఎడిట్ చేసి ట్రోలింగ్ చేస్తున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారైందని ఆగ్రహం




హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తాను అనని మాటలను అన్నట్లుగా ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. తనను ఇష్టారీతిన ట్రోలింగ్ చేస్తున్న వారు తనకు దొరికితే బహిరంగంగానే బట్టలు ఊడదీసి కొడతానని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై చేస్తున్న ట్రోలింగ్ పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. ఇటీవల కొంతమంది సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రుల మీద కూడా సోషల్ మీడియా వేదికగా అవాకులు, చెవాకులు పేలుతున్నారని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుల ప్రసంగాలను ఇష్టారీతిన ఎడిట్ చేసి ట్రోలింగ్ చేస్తున్నారని ఆరోపించారు. తాను ఓ మహిళా కలెక్టర్‌ను బూతులు తిట్టినట్లు సోషల్ మీడియాలో దారుణమైన పోస్టులు పెడుతున్నారన్నారు. కానీ తాను ఏ కలెక్టర్‌నూ దూషించలేదని జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో తమపై జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారు - భట్టివిక్రమార్క




2 లో

- అందుకే విషప్రచారం చేస్తున్నారని మండిపాటు
- మూసీ నిర్వాసితులకు మంచి జీవితం ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడి
- నిర్వాసితులకు టవర్లు నిర్మించి, అందుబాటులో ఉంచుతామన్న భట్టివిక్రమార్క

## మెట్రో విస్తరణకు కేబినెట్ పచ్చ జెండా



2 లో

- రెవెన్యూ డివిజన్‌గా ఏటూరు నాగారం
- ఉద్యోగుల 2డిఏలకు ఆమోదం
- రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలు
- రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ దగ్గర రూ.7వేల కోట్ల అప్పు కోసం అనుమతి పై చర్చ
- సమ్మక సారలమ్మ గిరిజన వర్సిటీకి 211 ఎకరాలు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- వివిధ అంశాలపై చర్చించిన మంత్రివర్గం

# మెట్రో విస్తరణకు కేబినెట్ పచ్చ జెండా



హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన సుధీర్ఘంగా జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దీపావళి పండుగ సందర్భంగా ఒక డీఏను విడుదల చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. హైదరాబాద్‌లో మెట్రో రైలు రెండో దశ విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌కు మంత్రివర్గం ఆమోదించింది. నాగోల్ – శంషాబాద్, రాయదుర్గం – కోకాపేట్, ఎంజీబీఎస్ – చాంద్రాయణగుట్ట, మియాపూర్ – పటాన్ చెరు, ఎల్ బీ నగర్ – హయత్ నగర్ మొత్తం 76.4 కిలోమీటర్ల మేరకు విస్తరణ చేపట్టాలని మంత్రిమండలి నిర్ణయించింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్య విధానంలో చేపట్టే మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టు కోసం రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలతో సిద్ధం చేసిన డీపీఆర్‌ను కేంద్రానికి నివేదించాలి.జీవో 317 కు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల మేరకు ఉద్యోగుల మెడికల్, స్పౌజ్, మ్యూచువల్ బదిలీలకు ఆమోదం.జీవో 46 కు సంబంధించి కీలకమైన స్థానికత అంశం రాష్ట్రపతి పరిధిలో ఉన్నందున న్యాయ సలహా తీసుకుని శాసనసభలో చర్చించిన తర్వాత నిర్ణయం.రాష్ట్రంలో నవంబర్ 31 వరకు కుల, ఆర్థిక, సామాజిక గణన సర్వే పూర్తి చేయాలి. ఇందుకోసం 80 వేల మంది ఎన్యుమరేటర్లను నియమించి నవంబర్ 4 నుంచి 19 వరకు రాష్ట్రమంతా ఇంటింటి సర్వే చేపడుతారు.రాష్ట్రంలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పరిధిలో చేపట్టాల్సిన రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 25 నుంచి 28 వేల కోట్లు అవసరమని అంచనా వేయగా పీపీపీ విధానంలో పూర్తి చేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలి.ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవన నిర్మాణానికి గోషా మహల్ లో పోలీసు శాఖ పరిధిలోని స్థలాన్ని వైద్య శాఖకు బదిలీ.ములుగులో ప్రతిపాదిత గిరిజన విశ్వవిద్యాలయానికి 211 ఎకరాల స్థలం కేటాయింపు.గచ్చీబౌలీ స్టేడియాన్ని ప్రతిపాదిత యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి బదలాయింపు.మధిర, వికారాబాద్, హుజూర్ నగర్ ఏటీసీల ఏర్పాటు, కావలసిన పోస్టుల మంజూరు.దీపావళి కానుకగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇళ్ల మంజూరు.రాష్ట్రంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో స్టోరేజీ కెపాసిటీ తగ్గిపోతున్న కారణంగా వాటిల్లో స్లిట్ తొలగించాలని నిర్ణయం. పైలట్ ప్రాజెక్టుగా మొదట కడెం ప్రాజెక్టులో స్లిట్ తొలగింపు.గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్ల వద్ద పేరుకుపోయిన దాదాపు రూ. 20 వేల కోట్ల విలువైన ధాన్యం క్లియరెన్స్ కు సంబంధించి సబ్ కమిటీ సమర్పించిన నివేదికకు ఆమోదం.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కోర్టుల్లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం. సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు.

---

## హైదరాబాద్ అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారు - భట్టివిక్రమార్క

హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారని, అందుకే విషప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాలనే కృతనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. నిర్వాసితులకు అద్భుతమైన టవర్స్ నిర్మించి అందులో ఉంచుతామని, వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామన్నారు. బాధిత డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపారు.

---

## వయనాడ్ ప్రజలకు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ



వయనాడ్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : వయనాడ్ లోక్ సభ నియోజకవర్గం ప్రజలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా “నా ప్రియమైన వయనాడ్ సోదర, సోదరీమణులారా” అంటూ లేఖను పోస్ట్ చేశారు. వయనాడ్ నుంచి ఆమె కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నేను మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండవచ్చు... కానీ ప్రజల తరఫున పోరాటం చేయడం కొత్త కాదు అని అందులో పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం తాను, తన సోదరుడు రాహుల్ గాంధీ మండక్కై, చూరాల్‌మల వెళ్లామని గుర్తు చేసుకున్నారు. ప్రకృతి సృష్టించిన బీభత్సాన్ని కళ్లారా చూశానన్నారు. ఆ కష్టాల నుంచి బయటపడి మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా పోటీ చేయడం నాకు కొత్త కావొచ్చు... కానీ ఎప్పుడూ ప్రజల తరఫున గళం వినిపిస్తూనే ఉన్నాను అని వెల్లడించారు. ఈ కొత్త ప్రయాణంలో తనకు వయనాడ్ ప్రజలు మార్గదర్శకంగా నిలుస్తారని భావిస్తున్నానని ప్రియాంక పేర్కొన్నారు.

---

## మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు

### హైదరాబాద్ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుతాన్ని కోరారు. శనివారం ముషీరాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడి ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ, అద్వానపు రోడ్లు, వెలగని వీధి దీపాలు తదితర సమస్యలతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.హైదరాబాద్‌లో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా మారిందని ప్రభుత్వం వెంట నే మేలుకోకపోతే రానున్న రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అభివృద్ధి పనులకు పలు మార్లు టెండర్లకు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని అన్నారు. హైలెవల్ మీటింగ్ ఏర్పా టు చేసి హైదరాబాద్ అభివృద్ధికి వెంటనే నిధులు విడుదల చేయాలని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

---

## తెలంగాణలో కొత్త టీచర్ల నియామకాల్లో 47శాతం మహిళలే




హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో ఇటీవల జరిగిన డీఎస్సీ–2024 టీచర్ ఉద్యోగ పరీక్షలో మహిళలు సత్తా చాటారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులతో 47 శాతం మహిళలే ఉన్నారు. కాగా ఇప్పటికే అధికారిక లెక్కల ప్రకారం ప్రభుత్వ టీచర్లలో 50 శాతానికిపైగా మహిళలున్నారు. ఉద్యోగ నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఉండడం వంటి అంశాల వల్ల.. ప్రభుత్వం కొలువుల్లో మహిళలకు ఉద్యోగావ కాశాలు గణనీయంగా పెరుగుతూ వస్తున్నాయి. ఇదే ఒకటే కాదు అనేక కారణాలు కూడా మహిళలను ప్రభుత్వ కొలువుల చేరువలో ఉంచుతున్నాయి. అయితే 2017లో నిర్వహించిన డీఎస్సీతో పోలిస్తే 2024 డీఎస్సీలో మహిళల సంఖ్య తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. 2017 డీఎస్సీలో 55–60 శాతం మంది వరకు మహిళలు టీచర్ ఉద్యో గాలకు ఎంపికయ్యారు. కాగా ఈసారి డీఎస్సీలో అది 47 శాతానికి పడిపోయింది. అంటే గతంతో పోలిస్తే ఇది 8–15 శాతం తగ్గినట్లు. మొత్తం 10,006 ఉద్యోగుల్లో 5,300 మంది పురుషులు, 4,706 మంది మహిళలు ఉన్నారని విద్యాశాఖ అధి కారులు చెబుతున్నారు. ఈసారి డీఎస్సీ పరీక్షలు సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాంతర రిజర్వేషన్ హారిజాంటల్,విధానాన్ని అమలు చేయడంతో మహిళలకు ప్రత్యేకంగా రోస్టర్ పాయింట్లు ఉండవు. దీంతో ఉద్యోగాల్లో మహి ళలు తగ్గారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కొత్తగా ఉపాధ్యాయ కొలువులకు ఎంపికైన వారిలో ఎక్కువ మంది 30 ఏళ్ల లోపు వారే ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. ఆ వయసు వారిలో 5,411మంది అంటే 54 శాతం ఉన్నారు. ఆ తర్వాత 31–40 మధ్య వయసు వారిలో 3,619 మంది ఉన్నారు. ఎస్జీటీలకు మొత్తం వేతనం నెలకు రూ.43,068,(మూల వేతనం రూ.31,040), స్కూల్ అసిస్టెంట్లకు రూ.58,691(మూల వేతనం రూ.42,300) అందనుంది. ఎంపికైన 10,006 మందిలో ఎస్జీటీలు 7,388, ఎస్ఏలు 2,618 మంది ఉన్నారని విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది.

---

## ధర్నా చేసిన 39 మంది కానిస్టేబుళ్ల సస్పెండ్




హైదరాబాద్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ పోలీస్ శాఖ 39 మంది కానిస్టేబుళ్లను ధర్నాలో పాల్గొన్నందుకు సస్పెండ్ చేసింది. అధిక పనిభారం, తగినంత సెలవులు లేకపోవడం వంటి అంశాలపై పోలీసులు ఆందోళన చేశారు. ప్రభుత్వ వ్యతిరేక శక్తుల ప్రమేయం ఉందని ప్రభుత్వం అనుమానిస్తోంది. పోలీసుల భార్యలు కూడా ఇటీవల సెలవుల అంశంపై ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన తెలంగాణలో వివాదాస్పదంగా మారింది.ఇన్నాళ్లు సమాజంలో ప్రజలు, ఇతర వర్గాలు ధర్నాలు చేస్తే, ఇప్పుడు పోలీసులు, వారి కుటుంబాలే నిరసనకు దిగుతుండటం సంచలనంగా మారింది.. తమను వెట్టిచాకిరి చేయిస్తున్నారంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆందోళనలు నిర్వహించారు. సంబంధం లేని పనులు చేయిస్తున్నారని.. తమిళనాడు, కర్ణాటక మాధిరి ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ పోలీసులు డిమాండ్ చేశారు. అయితే.. బెటాలియన్ పోలీసుల ఆందోళనలపై పోలీస్‌శాఖ సీరియస్ అయింది. పోలీసు శాఖలో ఉద్యోగం చేస్తూ ధర్నాలు, ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న వారు, ఇష్టానుసారంగా టీవీలకు ఇంటర్వ్యూలు ఇస్తూ, సోషల్ మీడియాలో హడావుడి చేస్తున్న వారిని గుర్తించింది పోలీసు శాఖ. ఆందోళనలను ప్రేరేపిస్తూ క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడుతున్న కొందరిపై చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ శాఖ ప్రకటించింది.ఆర్టికల్ 311 ప్రకారం వారిని ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. ఆందోళనలను ప్రేరేపిస్తున్న 39 మందిని పోలీస్‌శాఖ సస్పెండ్ చేసింది. తెలంగాణలోని 3, 4, 5, 17వ బెటాలియన్లలో ఆరుగురు చొప్పున, 6, 12, 13వ బెటాలియన్లలో ఐదుగురు చొప్పున సస్పెన్షన్ చేస్తూ తెలంగాణ పోలీస్‌శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది.కాగా.. ఈ మధ్య కాలంలో పోలీసుల భార్యలు ఆందోళన చేపట్టడం తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. తమ భర్తలకు సెలవులు ఇవ్వడం లేదంటూ భార్యలు రోడ్డెక్కారు. ఈ క్రమంలో ప్రభుత్వం సైతం స్పందించి దీనిపై పునరాలోచిస్తామని వెల్లడించింది.. ఈ క్రమంలోనే.. స్వయంగా పోలీస్ కానిస్టేబుల్స్ ధర్నాకు దిగడంతో డిపార్ట్‌మెంట్ చర్యలకు ఉపక్రమించింది. అయితే, కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తుల హస్తముందని ప్రభుత్వం అనుమానం వ్యక్తంచేస్తోంది..

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చు

**-ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**




నర్సాపూర్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సీసీ కెమెరల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని దీంతో నేర రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఈమేరకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మెదర్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ సర్కిల్ కార్యాలయంలో నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్లకు సంబందించిన నేర రివ్యూ, మీటింగ్ ను నిర్వహించారు. ఈ సర్కిల్ రివ్యూ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అదేవిదంగా రద్దీ ప్రాంతాల్లో సంస్థలలో, గ్రామాలలో సైతం సీసీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతేగాక 100 కాల్స్ లపై ప్రత్యేక దృషి సాదించాలని 100 కి కాల్ వచ్చిన వెంటనే ఇన్ టైంలో అక్కడికి చేరుకోవాలని సూచించారు. ప్రజలలో సైబర్ నేరాలను అదుపు చేయడానికి గాను అవేర్ నెస్ కార్యక్రామలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, నర్సాపూర్ ఎస్ఐ లింగం తో పాటు కౌడిపల్లి, శివ్వంపేట. చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు పాల్గొన్నారు.

---

# బాధిత కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందజేత



హత్నూర,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త సత్యనారాయణ యాదవ్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున రెండు రూ ,,2 లక్షల బీమా చెక్కును శనివారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చేతుల మీద బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందని గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్ యాదవ్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండడమే కాకుండా ఆపత్కాలంలో ఆదుకునేటువంటి పథకాలను ప్రవేశపెట్టినటువంటి ఘనత కేవలం బీఆర్ఎస్ పార్టీకె దక్కుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మచ్చ దేవేందర్ రావు, మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, నాయకులు చంద్రశేఖర రావు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయానీ సందర్శించిన ఐఏఎస్ఐల బృందం






నర్సాపూర్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పురపాలక సంఘానికి ట్రైనింగ్ ఐపీఎస్. ఐ ఆర్ ఎస్. ఐఎఫ్ఎస్ ఐఎఫ్ఓయస్ అధికారుల బృందం విచ్చేసింది. రెండు రోజుల ట్రైనింగ్‌లో భాగంగా నర్సాపూర్ పురపాలక సంఘానికి వచ్చేసిన అధికారుల బృందానికి చైర్మన్ దుర్గప్ప, అశోక్ గౌడ్ కమిషనర్, రామకృష్ణ రావులు పూల మొక్కలు అందించి ఘనంగా ఆహ్వానం పలికారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు పురపాలక సంఘంలోని అన్ని శాఖల పనితీరు వివరాలు. విధివిధానాలు అడిగి తెలుసుకున్నారు. మెప్మా విభాగం వారికి సంబంధించిన ఎస్ జి హెచ్. గ్రూపు రుణాలు. గ్రూప్ లోన్లు వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడి స్కూళ్లను పర్యవేక్షిస్తూ వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ హాస్టలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తినే భోజనాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి ఉండాలని మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మధులత, ఇందిర పంబాల రామచందర్ నాయకులు నాగేష్. ఆంజనేయులు బాల్ రెడ్డి. శానిటైజర్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి మేనేజర్ మధుసూదన్ అధికారులు మున్సిపల్ సిబ్బంది. మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రధమ చికిత్స ఆసుపత్రులను సీజ్

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్**



గుమ్మడిదల,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నటువంటి ప్రథమ చికిత్స ఆసుపత్రులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ శనివారం సీజ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ప్రథమ చికిత్స ఆసుపత్రులను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లయితే వాటిని వెంటనే తొలగించుకోవాలని లేని పక్షనా వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. గత వారం రోజుల నుండి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుసారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండలంలో పలు ఆస్పత్రులను గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# పాఠశాలల సందర్శనలో మండల విద్యాధికారి



సదాశివపేట,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ముబారక్ పూర్-(ఎ), వెల్టూరు గ్రామంలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం మరియు ఉర్దూ మీడియం శనివారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ముబారక్ పూర్-(ఎ) పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం సందర్శించారు. అనంతరం పాఠశాల ఆవరణ తరగతి వారీగా, పరిశీలించగా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య మరియు ఉపాధ్యాయులను అభినందించడం జరిగిందని తరువాత వెల్టూర్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఏ-1 పరీక్షలను పరిశీలించి, ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం మరియు ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులు వ్రాసిన ఎస్.ఏ-1పరీక్ష పత్రాలను తరగతి వారీగా పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను బట్టి వారికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించడం జరిగిందని ఎన్ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య, కుబ్యా నాయక్, రామ్ నర్సింహారెడ్డి, హర్షద్, అక్బర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

---

# న్యాల్కల్ కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ ఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్**



సంగారెడ్డి,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న న్యాల్కల్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8 మంది విద్యార్థులు అసస్థకు గురి కావడంతో విద్యార్థినిలను అనారోగ్యానికి వైద్య చికిత్స చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నాల్కల్ మండలంలోని ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాల పరిస్థితి గృహాల్లో ఎన్నో రోజులుగా అక్కడ విద్యార్థులుకు ఫుడ్ పాయిజన్ అవ్వడం జరుగుతుంది కానీ అక్కడికి ఏ ఒక్క అధికారి వెళ్లి పరిశీలించినటువంటి పరిస్థితి లేదు. నిన్న 14 మంది విద్యార్థినీలకు అస్వస్థ అయ్యింది. ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి ట్రీట్మెంట్ అందించారు. విద్యార్థినీలు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లలు పరిస్థితి బాగోలేదు ఊపిరాడట్లేదు మీరు రేపు ఉదయం రండి అని చెప్పడం జరిగింది. తక్షణమే గవర్నమెంట్ హాస్పిటల్ సంగారెడ్డి జిల్లా కేంద్రానికి తీసుకురావడం జరిగింది. ట్రీట్మెంట్ పూర్తిగా అందిన తర్వాత జిల్లా అధికారి డీఈఓ గారు రావడం జరిగింది . విద్యార్థులతో మాట్లాడితే కనీసం వాళ్లకి భోజనం పెట్టడంలో ఎస్ఓ నిర్లక్ష్యంగా వహిస్తుందని అన్నారు. వారానికి ఒకసారి ఒక్క గుడ్డు ఒక అరటి పండు పెట్టడం జరుగుతుందని విద్యార్థినిలు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు డీఈవో తక్షణమే కస్తూర్బా పాఠశాలను విజిట్ చేయాలని అలాగే అక్కడున్నటువంటి హెల్త్ నర్స్ పైన నైట్ డ్యూటీ చేస్తున్న టీచర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, రవి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల ప్రకారం. రేషన్ దుకాణంలో సన్నబియ్యం అందించాలి

## - బీఆర్ఎస్ పార్టీ మండలం యువనాయకుడు వై పవన్ కుమార్



రాయికోడ్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : అసెంబ్లీ ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీల ప్రకారం రాష్టంలోని తెల్ల రేషన్ కార్డులందరికి, రేషన్ దుకాణం ద్వారా ఒక్కోక్కరికి 6కిలోల చొప్పున ఉచితంగా సన్నాబియ్యం అందించాలని, రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు కర్చల్ దాదు వై పవన్ కుమార్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత 10నెలల క్రితం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే, రాష్టంలోని తెల్ల రేషన్ కార్డులందరికి రేషన్ దుకాణంల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని హామీ ఇచ్చారని, అట్టి హామీని నేటి వరకు అమలు చేయలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దొడ్డురకం నాసిరకం బియ్యన్ని బహిరంగ మార్కెట్లో కిలో రూ.10 నుండి 15 రూపాయలకు దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులందరికి సన్నబియ్యం అందించాలని ప్రభుత్వనికి ఆయన డిమాండ్ చేసారు.

---


# పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు




కొండాపూర్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : పసుపు, వరి, ప్రత్తి, అల్లం మరియు తమలపాకు పంటలను మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించిన డి ఏ ఏ టి టి సి సంగుపేట్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని శాస్త్రవేత్తలు శనివారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామములో ఈ పంటలను ప్రశ్నించడం జరిగింది. ప్రధానంగా పసుపులో చీడ పీడల తెగుళ్ళ గూర్చి యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పసుపు పంటలో దుంపకుల్లు తెగుళ్లను గమనించడం జరిగింది. నివారణకు మెటలాక్సిల్ 2 గ్రా . లీటర్ కి కలిపి బిందుసేద్య పద్ధతిలో పంపడం ద్వారా నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం వరిలో మణిపాండు తెగుళ్ళ ఎక్కువగా గమనించడం జరిగింది. నివారణకు ప్రాపికానాజోలు అనే మందును 1ml లీటర్ నీటికి పిచికారీ చేయాలన్నారు. పసుపు పంటలో విత్తిన పంట మొలిచిన తర్వాత మొక్కలపై ఎగదోసె పద్ధతి ( ఎర్తింగ్ అప్) వల్ల నీరు గాలి బాగా అంది, పెరిగిన దుంపను సూర్యరశ్మి నుండి కాపాడటం వల్ల మార్కెట్లో మంచి నాణ్యత కలిగి మంచి రేటు లభించుని అన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం డిఏఏటిటిసి సంగుపేట్ శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, సరిత, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తలు డా .శ్రీజయ, డా.శ్వేత, మండల వ్యవసాయ అధికారి గణేష్, ఉద్యానవన అధికారి శైలజ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్ రాజ్, రవి, డిఏఏడటిటిసి వైపి-1శ్రీకాంత్, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

---

# హైమాక్స్ లైట్లను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు




సదాశివపేట,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజల కోరిక మేరకు వార్డు జంక్షన్ల దగ్గర ఎక్కువగా చీకటి ఉన్నందువలన వార్డు ప్రజలు పులి మామిడి రాజును సంప్రదించారు. వార్డు ప్రజల కోరిక మేరకు వెంటనే మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులనుండి ఈశ్వర్ మందిర్ బైపాస్ రోడ్డు వద్ద మరియు ఉషాకిరణ్ యూత్ జంక్షన్ వద్ద రెండు నూతన ఐమాక్స్ లైట్లను వేయించి వాటిని శనివారం ప్రారంభించడానికి విచ్చేసిన పులిమామిడి రాజును మహేశ్వర్ స్వామి పంతులు వేదమంత్రాలతో స్వాగతించారు. తదుపరి బిల్లకంటి శ్రీనివాస్ గౌడ్, తాలెల్మ రాము కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంత చక్కటి లైటింగ్ను ఏర్పాటు చేయించిన సందర్భంగా వార్డు ప్రజలు చాలా సంతోషాన్ని వక్తపరుస్తూ వార్డు ప్రజలందరి పక్షాన ఆయనకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు నీలి శ్రీనివాస్, నీలి జగన్నాథం, అంజయ్య, శ్రీనివాస్, నెల్లి కృష్ణ, బిళ్లకంటి శ్రీనివాస్ గౌడ్, నాగిషెట్టి, సిహెచ్.రవి, చీలం సురేష్, అనిల్, సతీష్, వెంకట్, శివ, ప్రతాప్ గౌడ్, బాంచ సతీష్, మాలె శ్రీను, మాణిక్యం, పరమదాసు, బాంచ లక్ష్మయ్య, నీలి వెంకటేశం మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్, అఖిల్ , మనోజ్ , నరేష్ , మనోజ్ , ఫయాజ్, అజీమ్, నిస్సార్, ఇలియాస్, అజాస్, నసిర్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల వసతిగృహంలో విద్యార్థులు అస్వస్థత



న్యాల్కల్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో ఉన్న కస్తూర్బా పాఠశాల వసతిగృహంలో విచిత్రమైన దగ్గుతో బాధపడుతున్న 6.7.8. తరగతుల పిల్లలను పాఠశాల సిబ్బంది జహిరాబాద్ ప్రభుత్వ ధవాఖాన కి తీసుకెళ్లగా అక్కడ సరైన సదుపాయాలు లేక సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్నీ తెలుసుకున్న సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య ఉటా ఉటిన అక్కడికి చేరుకొని అక్కడ ఉన్న పరిస్థితిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ అనిల్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని అయనన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ఉన్న ఈ జిల్లాలోనే ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం దురదృష్టకరం మంత్రి వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ నాయకులు ఎర్రోళ్ల పోచయ్య, పి డి యస్ యూ అధ్యక్షులు మ్యాతరి సురేష్ పాల్గొన్నారు.

---

# పాఠశాలను సందర్శించిన ఎన్ఎస్ఎస్ బృందం



నర్సపూర్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చెందిన ఎన్ఎస్ఎస్ బృందం రెడ్డిపల్లి పాఠశాలను సందర్శించింది. 1 నుండి10 తరగతుల విద్యార్థులతో సంభాషించారు. కెరీర్ గైడెన్స్ అందించాలంటూ ఆహారములో పోషకాహారం, డబ్బులు నిర్వహణ, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం వంటి ముఖ్యమైన అంశాలపై చర్చలలో వారిని నిమగ్నం చేశారు. అదనంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్ లతో సహా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ వచ్చిన బృందానికి శాలువాలతో సత్కరిస్తూ, మా గ్రామానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ కోఆర్డినేటర్లు డా. అశోక్, డా. ప్రత్యూష. డా. శివ నాగేశ్వర్ రావుల ఆధ్వర్యంలో రెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, ప్రిన్సిపాల్ తార సింగ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

---

# 30 న సంగారెడ్డికి బీసీ కమిషన్ బృందం రాక

## - కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 30 న సంగారెడ్డి కి విచ్చేయనుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ ఉమ్మడి ( సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట ) జిల్లాలకు బంధించి ఈ నెల 30 న సంగారెడ్డి లోని ఐసీసీ కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.

---

# తెలంగాణలో హెూం మీనిస్టర్ ఉన్నాడా ? లేడా ?



రాయికోడ్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి మార్పు జరగపోవడంతో తెలంగాణలో హెూం మీనిస్టర్ ఉన్నాడా ? లేడా ? అని యంఆర్ పిఎస్ జిల్లా కార్యదర్శి అలిగే రాజు మాదిగప్రభుత్వాని ప్రశ్నించారు. పదినెలల్లోనే తమ అవగాహనలేమితో అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని ప్రజలకు ఉపయోగపడే పాలన చేయడం మరిచి, ప్రతిపక్షాలు చెప్పినప్పుడు వినే సోయిలేదని ఎద్దేవ చేశారు. రేవంత్ సర్కారుకు తెలిసింది మాత్రం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో డైవర్షన్ తీసుకురావడం అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేస్తూ, చివరికి పోలీసులు కూడా రోడ్ల మీద వచ్చేలా చేయడం పోలీసులు ఆందోళనకు దిగినా, ఏమీ పట్టనట్లు హెూం శాఖ తన చేతుల్లో పెట్టుకున్న పాలనను గాలికొదిలేసి కాలయాపన చేస్తుందన్నారు. ఇకనైనా తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల పై మరియు పోలీస్ వ్యవస్థలో ఉన్న సమస్యలను తక్షణమే తీర్చాలి అని డిమాండ్ చేశారు. అదే విదంగా రైతులకు వ్యవసాయ పెట్టుబడి రైతు బందు నిధులు, రైతు రుణమాఫీ పూర్తిగా 2 లక్షల రూపాయలు, వికలాంగుల ఆరు వేయిల రూపాయలు, వృదులకు , వితంతులకు నాలుగు వేయిల రూపాయలు పింఛన్ అమలు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

# బాణసంచాను నిల్వ ఉంచిన వ్యక్తి పై కేసు నమోదు



రామచంద్ర పురం,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్ వద్ద దీపావళి పండగను పురస్కరించుకుని అశోక్‌నగర్ కు చెందిన వై. ఆదినారాయణ అక్రమంగా పెద్ద మొత్తంలో పలు రకాల బాణా సంచాను నిల్వ ఉంచాడు. నిలువ ఉంచిన పలు రకాల బాణాసంచాను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆదినారాయణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

---

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 5 మందికి రూ. 8,500/- వేల రూపాయల జరిమానా




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 05 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి రూ. 8,500/-వేల రూపాయల జరిమాన విధించారులి ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

---

# వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజ అధ్యక్షునిగా మధు శేఖర్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నూతన వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజం ఎన్నికలు శనివారం నిర్వహించగా మధు శేఖర్ ను సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మధు శేఖర్ వీరశైవ లింగాయత్ ప్రగతి సమాజం అభివృద్ధికి కృషి చేస్తానని త్వరలో పాలకవర్గం ఎంపిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.


---

# టీఎన్జీవోస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం

## - టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వి.రవి




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : టీఎన్జీవోస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం తేదీ 28.10.2024 మధ్యాహ్నం 2.00 గంటలకు స్థానిక టిఎన్జీవోస్ భవనం సంగారెడ్డి యందు జరుగునని టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్, కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ముజీబ్ హాజరుకానున్నట్లు తెలిపారు. కావున జిల్లాలో ఉన్న అన్ని తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అలాగే జిల్లాలో ఉన్న ఉద్యోగస్తులు అందరూ హాజరుకావగలరని కోరారు.



# ఒకరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు






మెదక్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామం వద్ద ఆటోను, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన జరిగింది. స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి కథనం ప్రకారం సీతానగర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాగయ్య పెద్ద శంకరంపేట సంతకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా రాంపూర్ గ్రామ శివారులో ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ఆటోను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ నాగయ్య గాయాలతో బయటపడగా అతనితో అదే ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నోళ్ల వెంకయ్య (64) తలకు, కాళ్లకు గాయాలవడంతో వెంకయ్య అక్కడికక్కడే మృతి చెందాడు .మృతుని కుమారుడు చిన్నోళ్ల బేతయ్య ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

---

# దళారులను నమ్మి మోసపోవద్దు

## - ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలి

## - ముది మాణిక్యం పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి




పుల్కల్,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : పుల్కల్ మండల పరిధిలోని శనివారం నాడు కోడూరు గ్రామంలో ముది మాణిక్యం పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరువాలం కష్టపడి పండించిన మరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు అని వారన్నారు కావున రైతులు నేరుగా తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు కావున రైతులను అన్ని విధాల ఆదుకోనందుకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు కావున మండలంలోని రైతులు దళారులకు ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వలిధాన్యాన్ని విక్రయించుకొని అధిక లాభాలు పొందాలన్నారు రైతులు పండించిన ప్రతి గింజను కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు రైతుల కోసం అతి త్వరలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి గోవర్ధన్ తిరుపతి రెడ్డి నారాయణరెడ్డి బోయిని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కోడూరు గ్రామ సీనియర్ నాయకులు మహేష్ అనంత రాములు భూమిరెడ్డి మల్లేశం కృష్ణా నవీన్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

---

# మీడియా అకాడమీ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి



హైదరాబాద్ బ్యూరో,అక్టోబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ చైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

# ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తోంది

**- కమ్యూనిస్టులు లేకుండా ఈ దేశానికి భవిష్యత్ లేదు - మనువాదాంది పరమ చాదస్తపు తిరోగమన విధానం - మతోన్మాద కుతంత్రం బీజేపీ విధానం - కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత - తెలంగాణ సమరశీల పోరాటాల గడ్డ - రాబోయేది ప్రజా పోరాటాల కాలం - మహాసభల సందర్భంగా ఎర్రజెండాను ఊరూరా తీసుకెళ్తాం - వచ్చే జనవరిలో సంగారెడ్డి సీపీఐఎం రాష్ట్ర మహాసభలు - 95 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు - సభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఎస్.వీరయ్య**




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : “ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శిబిరాలు దెబ్బతిన్నాయి. అమెరికా, డాలర్ ఆధిపత్యం కొనసాగింది. గాజాలో నరమేధం, లిబనాన్, ఉక్రేయిన్ యుద్దం వంటి పరిణామాలు అమెరికా కనుసైగల్లో జరుగుతున్నవే. ఇలాంటి పరిస్థితుల్లో సామ్రాజ్యవాద శక్తులకు అనుకూల, కమ్యూనిస్టులకు ప్రతికూల వాతావరణముందని జరిగిన చర్చకు కాలం చెల్లింది. ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్యం తగ్గుముఖం పడుతోంది. అమెరికా, డాలర్ ఆధిపత్యానికి కళ్లెం వేస్తూ రష్యాలోని కజానాలో జరిగిన ‘బ్రిక్స్‌ప్లస్’ శిఖరాగ్ర సమావేశం పలు కీలక ప్రకటనలు చేసింది. అమెరికా పెడుతున్న ఆంక్షలకు జంకేదిలేదంటూ తేల్చి చెప్పింది. ఇప్పటి వరకు అంతర్జాతీయ కరెన్సీగా చెలామణిలో ఉన్న డాలర్‌ను ఇక నుంచి గౌరవించబోమంటూ నిర్ణయించారు. అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా ఒంటరి కాదంటూ బ్రిక్స్‌ప్లస్ ప్రకటించింది. మరో పక్క ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎగుమతుల్లో అగ్రగామిగా ఉన్న చైనా సాధిస్తున్న అభివృద్ధి గురించి ప్రపంచ మంతా చర్చించుకుంటుంది, ఆ దేశాన్ని పాలిస్తున్న ఎర్రజెండా వైపు ప్రపంచ మంతా ఆలోచిస్తుంది” అని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని మాట్లాడారు. చైనా ఎలక్ట్రికల్ కార్లు ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయని, చైనా ఉత్పత్తులపై అమెరికా ఆంక్షలు విధిస్తున్నా చైనా వస్తువులు చౌకగా లభించే అవకాశాలే అధికంగా ఉన్నాయన్నారు. అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకుపోతున్న చైనాతో పాటు ఇటీవల ఫ్రాన్స్, శ్రీలంక ఎన్నికల్లో ఎర్రజెండా పార్టీలు విజయాలు సాధిస్తున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు శిబిరాలు మరింత బలపడే అవకాశాలున్నాయన్నారు. భారత దేశంలో కూడా కమ్యూనిస్టులకు భవిష్యత్ ఉందా అనే తిరోగమన చర్చ కాకుండా కమ్యూనిస్టులు లేకుండా ఈ దేశానికి భవిష్యత్ లేదని స్పష్టం చేశారు. ప్రజల బతుకులు మారడానికి... జనం సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు చూపుతున్న విధానాలు ప్రత్యామ్నాయం తప్ప ఓట్లు, సీట్ల బలాబలాలు కాదని ఆయన పేర్కొన్నారు. దేశంలో బీజేపీ పాలన ఇలానే సాగితే ఇండియా ఇలాగ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. హిందుత్వ స్థాపనే బీజేపీ లక్ష్యమన్నారు. హిందుత్వమంటే ఏకశిలా ఖండమేమీ కాదని, వేల సంఖ్యలో కులాలుగా విభజించబడి ఉందన్నారు. హిందూ రాజ్యమంటే మనుధర్మ రాజ్యమేనన్నారు. రాజ్యాంగంలో రాసుకున్న సమాన హక్కులు, సమతాబావం, ఆర్థిక, సామాజిక సమానత్వమనేవి మనుధర్మ రాజ్యాంగంలో ఉండవన్నారు. మనువాదాంది పరమ చాదస్తపు తిరోగమన



విధానాలని, మతోన్మాద కుతంత్రాలు బీజేపీ విధానమని తమ్మినేని పేర్కొన్నారు. తిరుగేలేదని విర్రవీగిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు తలకిందులు చేశాయన్నారు. విద్య, భూమి, ఉపాధి, సామాజిక న్యాయం, స్వయం పోషణ అందరికీ దక్కాలన్నదే కమ్యూనిస్టుల ప్రత్యామ్నాయ విధానమన్నారు. కేసీఆర్ పట్ల ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు ఆ పార్టీ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. ఏడాది పాలనలో రేవంత్‌రెడ్డి ఉచిత బస్సు తప్ప వేటినీ అమలు చేయలేదన్నారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. విదేశీ పెట్టుబడిదారులకు మూసీ భూములు, ఫార్మా భూముల్ని కట్టబెట్టేందుకు మూసీ సుందరీకరణ జపం చేస్తున్నారన్నారు. ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజల కోసం పనిచేస్తున్న వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాలు రాబోయే కాలంలో ఐక్య పోరాటాల్ని నిర్వహించేలా మహాసభల్లో చర్చిస్తామన్నారు. ఊరూరా ఎర్రజెండాను తీసుకెళ్తామన్నారు.

**తెలంగాణ పోరాటాల పోరు గడ్డ:ఎస్.వీరయ్య, సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు** దోపిడి శక్తుల మెడలు వంచి సమరశీల పోరాటాలు నడిపిన పోరు గడ్డ తెలంగాణలో రాబోయే కాలమంతా పోరాటాల కాలమేనని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజల్లో ఎండగడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు సంగారెడ్డిలో జరిగే సీపీఐఎం మహాసభలు దోహదంచేయనున్నాయన్నారు. ప్రపంచీకరణ భ్రమలు మంచు కొండలా కరిగిపోవడంతో సామ్రాజ్యవాద దేశాలు ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో అతలాకుతలమవుతున్నాయన్నారు. సోషలిస్టు వ్యవస్థ ప్రాథమిక దశలోనే చైనాలో ఎంతో అభివృద్ధి సాధిస్తుందంటే సంపూర్ణ సోషలిస్టు వ్యవస్థ నెలకొంటే ఇంకెంత అద్భుత ప్రగతిని సాధిస్తుందో చూడాలనే తపన పెరుగుతోందన్నారు. ప్రపంచ యువతంతా చైనా వైపు చూస్తుందన్నారు. ఎర్రజెండా రాజ్యమైన చైనా ఎలా ఎదుగుందని ప్రపంచ ప్రజలంతా ఆలోచిస్తున్నారన్నారు. అదే స్ఫూర్తి దేశంలోనూ కనిపిస్తుందన్నారు. బీజేపీ మతోన్మాద పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలోని పాలకుల తీరు అంతే ఉదన్నారు.

**ఇంటింటికీ ఎర్రజెండా: చుక్క రాములు, సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు**

సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభల్ని పురస్కరించుకుని ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ తీసుకెళ్తామన్నారు. కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహించిందన్నారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో పనిచేస్తున్న సీపీఐఎం రాజకీయ విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. పటాన్‌చెరు ఏరియా కమిటీతో మొదలైన సీపీఐఎం ఉద్యమ ప్రస్తానం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తరించిందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షత వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జే.మల్లిఖార్జున్, జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, ఎ.మల్లేశం, మూడు జిల్లాల కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, బి.రామచంద్రం, అతిమేల మాణిక్యం, ఎం.నర్సింహులు, గోపాల స్వామి, శిశిధర్, ఎల్లయ్య, చంద్రారెడ్డి, నర్సమ్మ, మల్లేశం, బవసరాజు, లతిల పాల్గొన్నారు.






Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com